# ఆంధ్ర ప్రగతి

A1TV NEWS

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 39 శనివారం 05 08-2023 ఆగస్టు పేజీలు 4. వెల :4 /




## చంద్రబాబు పర్యటనలో

# తీవ్ర ఉద్రిక్తత ...

**- చంద్రబాబు పై రాళ్ళు విసిరిన వైసిపి కార్యకర్తలు .**




ఆంధ్ర ప్రగతి పుంగనూరు ఆగస్టు 4:
చంద్రబాబునాయుడు కు రక్షణగా నిలిచిన ఎన్.ఎస్. జీ. కమాండోలు.టిడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ కార్యకర్తల పరస్పర గొడవకు దిగడంతో అంగళ్లు దగ్గర హై టెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ బ్యానర్లను వైసీపీ కార్యకర్తలు చింపేయడం, ఆతర్వాత జరిగిన గొడవల్లో టీడీపీ ఎంపీటీసీ దేవేందర్ గాయపడ్డాడు. పోలీసులు సర్దిచెప్పినా రెండు వర్గాలు వినకపోవడంతో ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా అంగళ్లులో మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. దాక్కోవడం కాదు, దమ్ముంటే రమ్మని పిలిస్తున్నానంటూ సవాల్ విసిరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంట్రీ మొదలు చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయం కూడా ఇలాంటి హైటెన్షన్ వాతావరణం కనిపించింది. మొదట పుంగనూరు మీదుగా చంద్రబాబు సోంపల్లి ప్రాజెక్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. అయితే గో బ్యాక్ చంద్రబాబు నినాదాలతో రోడ్డుపైకి వచ్చారు వైసీపీ కార్యకర్తలు. మొదట మొలకల చెరువు వద్ద భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.

## మనీష్ సిసోడియాకు

# చుక్కెదురు

**-బెయిల్ పిటిషన్‌ను వాయిదా వేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,ఆగస్ట్4 :
అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టులో శుక్రవారం నిరాశ మిగిలింది. ఢిల్లీ ఎక్సయిజ్ పాలసీ కేసులో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ కేసుల్లో అరెస్టయి, ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న సిసోడియా తన సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్నారని, తనకు బెయిలు మంజూరు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణను సర్వోన్నత న్యాయస్థానం సెప్టెంబరు 4కు వాయిదా వేయడంతో ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా రాష్ట్ర ఎక్సయిజ్ విధానం రూపకల్పన, అమలులో అవకతవకలకు, అవినీతికి, మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ (అఃఎ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) ఆరోపించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ రెండు సంస్థలు ఈ కేసులపై దర్యాప్తు జరుపుతున్నాయి.సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్న కేసుల్లో మనీశ్ సిసోడియాకు బెయిలు మంజూరు చేసేందుకు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది.

## అది ‘ఇండియా’ కూటమి కాదు..

# వారిని ఇలా పిలవండి

**-కొత్త పేరు చెప్పిన మోదీ**



విపక్ష ఇండియా కూటమిపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. అది ‘ఇండియా’ కాదు.. ‘గమాండియా’ అని విమర్శించారు. హిందీలో గమాండియా అంటే గర్వం లేదా అహంకారం అని అర్థం. ఇండియా పేరుపై ఇటీవల మోదీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. వారి పాత రికార్డు నుంచి బయటపడేందుకు యూపీఏను ఇండియాగా రీబ్రాండ్ చేసుకున్నారని ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎద్దేవా చేశారు. దేశం మీద ఉన్న భక్తితో వారు ఇండియా అనే పేరు పెట్టుకోలేదని... దేశాన్ని దోచుకోవాలనే లక్ష్యంతో ఆ పేరు పెట్టుకున్నారని దుయ్యబట్టారు. మరోవైపు ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ఎన్డీయే - ఇండియా మధ్య పోటీ అంటే... మోదీ - ఇండియాకు మధ్య జరిగే పోటీ అని చెప్పారు. ఇండియాకు వ్యతిరేకంగా ఎవరైనా నిలబడితే ఎవరు గెలుస్తారనే విషయం అందరికీ తెలుసని అన్నారు

## ఆప్కాబ్ సేవలు మరింతగా

# విస్తరిస్తున్నాయి: జగన్

- **ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగన్**
- **బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన సీఎం**
- **సహకార వ్యవస్థను బలోపేతం చేసింది వైఎస్సార్ అని వ్యాఖ్య**



విజయవాడలోని ‘ఏ’ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. బ్యాంకు నూతన లోగోను, పోస్టల్ స్టాంపును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... సహకార వ్యవస్థను బలోపేతం చేసింది దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆప్కాబ్ తోనే రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ దగ్గరయిందని... రైతులకు ఆప్కాబ్ ఇస్తున్న చేయూత చాలా గొప్పదని కితాబునిచ్చారు. సహకార బ్యాంకులు రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయని ప్రశంసించారు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోందని చెప్పారు. ఆర్బీకేలను ఆప్కాబ్ తో అనుసంధానం చేశామని... ఇప్పుడు ఆర్బీకేల స్థాయిలోనే రుణాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని జగన్ అన్నారు. ఆర్బీకేలు రైతుల చేతులు పట్టుకుని నడిపిస్తున్నాయని చెప్పారు. దేశ చరిత్రలోనే మన ఆప్కాబ్ కు మంచి గుర్తింపు ఉందని అన్నారు. ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయని.. రోబోయే రోజుల్లో మరిన్ని మార్పులను చూస్తామని చెప్పారు.

# ఇండియా’ పేరుపై ప్రతిపక్షాల కూటమికి కోర్టు నోటీసులు

ప్రతిపక్షాల కూటమికి ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. కూటమికి ‘ఇండియా’ అని పేరు పెట్టడంపై వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసింది. ఈమేరకు ఢిల్లీకి చెందిన గిరీశ్ భరద్వాజ్ దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు తాజాగా ఈ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసేందుకు ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి. ఇందుకోసం కూటమిగా ఏర్పడి, దానికి ఇండియన్ నేషనల్ డెవలప్ మెంటల్ ఇంక్లూజివ్ అలయెన్స్ ‘ఇండియా’ అని నామకరణం చేశాయి.

అయితే, ఇండియా అనే పేరు జాతీయ చిహ్నంలో భాగమని, చట్ట ప్రకారం వృత్తి, వాణిజ్య, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం కుదరదని ఢిల్లీకి చెందిన గిరీశ్ భరద్వాజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రతిపక్షాల కూటమి నిర్ణయం సరికాదని, ఒకరకంగా ఇది జాతిని అవమానించడమేనని ఆరోపించారు. ఈ విషయంపై ఎలక్షన్ కమిషన్ ను ఆశ్రయించినా ఉపయోగం లేకపోవడంతో పిటిషన్ దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ను విచారణకు చేపట్టిన ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర, జస్టిస్ అమిత్ మహాజన్ నేతృత్వంలోని బెంచ్ తాజాగా 26 అపోజిషన్ పార్టీలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర హోంశాఖకు, ఎలక్షన్ కమిషన్ కు కూడా నోటీసులు పంపి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.



# రెవెన్యూ అధికారుల అవినీతి వల్ల అక్రమంగా కుందూనది నుండి ఇసుక రవాణా. - సిపిఐ

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:
నంద్యాల పట్టణంలోని బొమ్మ సత్రం వద్ద ఉన్న కుందూ నది. నందమూరి నగర్ వద్ద ఉన్న కుందూ నది ద్వారా దౌర్జన్యంగా ఐదు ప్రో క్కులేనితో రోజు 200 ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న అవినీతి అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టించు కోకపోవడం దారణమని వెంటనే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పకృద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని కుందూ నదిలో అక్రమంగా ట్రాక్టర్ తో ఇసుక రవాణాను తరిస్తున్న ప్రాంతాలను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది.కుంది నదిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలనకు వెళ్లిన సిపిఐ నాయకులను అధికార పార్టీ నాయకులు అధికారం మా చేతుల్లోనే ఉంది. మీరొస్తే అధికారులకు మరింత డబ్బులు పెంచుతామనడం కొసమెరుపు ??

ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని అనేక ప్రాంతాలతో పాటు కుందూ నది. చెరువుల ద్వారా వాగులలో ఉన్న ఇసుకను అధికార పార్టీ నాయకులు తన అనుచరులతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ రెవిన్యూ అధికారులకు కొంత ముట్టజెప్పి కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి సంపాదించుకుంటున్నారని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేసిన ఆందోళన ఫలితంగా రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంలా పరిశీలించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అధికార పార్టీ నాయకులు వారి అనుచరులతో లాలూచీపడి గతంలో ఇచ్చే పద్ధతులు కాకుండా మరింత ఎక్కువ మొత్తాన్ని



సాధించుకుంటున్నారని ఆరోపించారు.

నంద్యాల జిల్లా కలెక్టర్ గారు అవినీతి రెవెన్యూ అధికారులపై ఉక్కు పాదం మోపుతున్నారని ప్రభుత్వానికి గండి కొట్టే పద్ధతిలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న అక్రమ రవాణా చేస్తున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పై నాయకులు హెచ్చరించారు.

# దౌర్జన్యంతో భయపెట్టాలనుకుంటే పసుపు సైన్యం భయపడే ప్రసక్తే లేదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:
వైయస్సార్ సిపి పార్టీ నాయకులు రౌడీయిజంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామ్య చర్య అని టిడిపి సీనియర్ నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనటువంటి కార్యకలాపాలకు




పాల్పడుతున్న వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను అడ్డుకోవడమే కాకుండా టీడీపీ నాయకులపై కార్యకర్తలపై దాడి చేసి గాయపర్చిన వైసీపీ గుండాలను అరెస్టు చేసి చట్టబద్ధంగా కఠినంగా శిక్షించాలని నంద్యాల జిల్లా ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి గారు తన ఆఫీసులో జరిగిన సంఘటన పై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గం నాయకులు మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, గోల్డెన్ ఫంక్షన్ హాల్ యజమాని హుస్సేన్ సా, న్యాయవాది డాక్టర్ జి బాలస్వామి, కాంట్రాక్టర్ గుర్రప్ప, రామకృష్ణ యాదవ్, రామయ్య యాదవ్, బచ్చు నాగేశ్వర్ రెడ్డి, టి .నాగేశ్వర్ రెడ్డి, సర్పంచ్ నారాయణ, విజయ్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మణ్ ,వంకి రామచంద్రుడు,టీటీఆర్ అసోసియేట్ సభ్యులు మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు ఈ సంఘటన పైన నిరసన వ్యక్తం చేశారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి.

## -సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి.

## జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి జిల్లా సాయుధ పోలీసు బలగాలు మరియు సివిల్ పోలీసులు కలిసి ఏర్పాటు చేసిన పెరేడ్ ( స్కాడ్ డ్రిల్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ ( స్కాడ్ డ్రిల్) యోగా,ఫిజికల్ ట్రైనింగ్ ఇలా ప్రతి శుక్రవారం ఏదో ఒకటి పెరేడ్ లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. స్కాడ్ డ్రిల్ అంటేనే క్రమశిక్షణతో కుడుకొన్నదని ఒక్కరూ క్రమశిక్షణతో డ్రిల్ చేయకపోయిన స్కాడ్ మొత్తం క్రమశిక్షణ కోల్పోతుందని,మరియు స్కాడ్ డ్రిల్, యోగా,ఫిజికల్ ట్రైనింగ్ ప్రతి రోజు చేయడం వల్ల ఫిజికల్ ఫిట్ నెస్ మెరుగుపరచడం జరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తారని తెలియజేశారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.పోలీసు ఉద్యోగము ప్రతి రోజు దైనందిన విధులతో సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. అందులో భాగంగానే యోగా, ధ్యానం పెరేడ్ ( స్కాడ్ డ్రిల్),ఫిజికల్ ట్రైనింగ్ గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.సిబ్బంది సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రతీ శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవియన్స్ డే నిర్వహిస్తున్నామన్నారు. సిబ్బందికి ఏ సమస్య ఉన్నా వారది అనే టెలిగ్రామ్ యప్ లో మీ సమస్యలను పంపవచ్చునని అందులో జిల్లా పోలీస్ అధికారులు డిపిఓ సిబ్బంది ఉంటారని వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సిబ్బంది విజ్ఞప్తి మేరకు కో-ఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.సిబ్బంది అందరూ తమకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో, అంకిత భావంతో నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లా



పోలీసుశాఖ కు రాష్ట్రంలో ఉన్న మంచి పేరును ఇనుమటింపజేసేలాగ ప్రతీ ఒక్కరూ పని చెయ్యాలని సిబ్బందికి, అధికారులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ రాముడు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , నంద్యాల టౌన్ డి.ఎస్.పి సి.మహేశ్వర్ రెడ్డి , ఏ.ఆర్ డీఎస్పీ రంగముణి ఆర్ ఐ సుధాకర్ , నంద్యాల టౌన్ సిఐ లు ప్రభాకర్ రెడ్డి ,నరసింహులు ,రామకృష్ణ, ఇస్మాయిల్ ,నంద్యాల సబ్ డివిజన్ ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# మిడుతూరు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే ఆర్థర్.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఆగస్టు 4:
మిడుతూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో మొదటి రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన మన నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ శ్రీ హాజీ అబ్దుల్ శుకూర్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు



శ్రీ వంగాల సిద్ధారెడ్డి, వైసీపీ నాయకులు శ్రీ సీతారాముడు, కాలా.రమేష్, బోయ వెంకటస్వామి, ఇనాయతుల్లా,పుల్లయ్య, వెంకటన్న, పానుగంటి. శ్రీనివాసులు, మహేష్, జాన్,శేఖర్ రెడ్డి, మహేష్ సుధాకర్ రెడ్డి, ఉసేనయ్య, సుజిత్ రెడ్డి, శంకరయ్య, మండల తహసిల్దార్ శ్రీ ప్రకాష్ రావు, మండల అభివృద్ధి అధికారి శ్రీ జి నాగ శేషాచల రెడ్డి , పంచాయితీ రాజ్ డి.ఈ శ్రీ ధని బాబు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## .-టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండిఫిరోజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 4:
నంద్యాల పట్టణంలోని, నందమూరి నగర్ నందు ఇంటింటికి తిరిగి మీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు "భవిష్యత్తు కు గ్యారెంటీ" మేనిఫెస్టోను



ఇంటికి ఇంటికి చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు ప్రకటించిన వాగ్దానాలను తెలుగింటి ఆడపడుచులకు అండగా నిలుస్తాయని . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మైనార్టీలకు,బీసిలకు రక్షణ చట్టం,తీసుకొస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. నందమురి నగర్ లో రోడ్లు డ్రైనేజి సమస్యలు అడుగడుగునా ఉన్నాయని నలుగున్నారేళ్లలో బ్రిడ్జ్ పూర్తి చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే మన నంద్యాలకు ఉండడం మన దౌర్భాగ్యమని రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని రాష్టాన్నిసమర్ధవంతగా సమగ్రాభివృద్ధి చేయాలంటే ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలిపారు.

# వైయస్సార్ నగర్ లో హారతులతో ఎంఎల్ఏ శిల్పా రవిరెడ్డికి మహిళల ఘనస్వాగతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 4:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37 వ వార్డు వైయస్ నగర్ నందు వార్డు ఇన్చార్జి టీవీ రమణ వార్డు, కౌన్సిలర్ టి సావిత్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 132 వ రోజు నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని వార్డులో ఉన్న లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను వారికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా గతంలో వైఎస్ నగర్ లో ప్రజలు నివసించేందుకు భయపడే వారని ఇప్పుడు ఆ పరిస్థితిని అధిగమించి అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. వైయస్ నగర్ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు, ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వార్డులలో, గ్రామాలలో పలు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 90 శాతం పైనే నెరవేర్చారని, ఇచ్చిన హామీలనే కాకుండా మరికొన్ని హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఇంకా ఏదో చేస్తాను అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇంతవరకు చెప్పిన హామీలను నెరవేర్చలేకపోయారని, ఇప్పుడు కూడా మళ్లీ ప్రజలకు తప్పుడు వాగ్దానాలు, తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జగనన్న చేస్తున్న సంక్షేమ అభివృద్ధికి మరోసారి పట్టంకటే సమయం ఆసన్నమైందన్నారు. నంద్యాలలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల కలలను సహకారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి నంద్యాల



నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మబ్బున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి , ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి, ఆచారి, రాము, ఉమాకాంతయ్య ,బాబు ,చిరు, సోమశేఖర్ ,శివ ,గోరే ,ముర్తుజా, చెన్నప్ప ,మరియు వార్డు సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# హాలో బిసి చలో తిరుపతి.

## జాతీయ బీసీ మహాసభను జయప్రదం చేసి బీసీల ఐక్యతను చాటాలి......

## ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషుపిలుపు..

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:
బీసీల హక్కుల కోసం బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా ఈనెల 7 అనగా సోమవారం ఓబీసీ జాతీయ మహాసభ తిరుపతి పట్టణంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిర్వహించబడుతుంది. జాతీయ ఓబీసీ



మహాసభను విజయవంతం చేసి బీసీల ఐక్యతను చాటాలి.ఎందుకంటే రాష్ట్రంలో గాని దేశంలో గాని 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం లేదంటే ఒకసారి మనము ఏ స్థితిలో ఉన్నాము ఆలోచించుకోవాలి.కాకి పిల్లకు దెబ్బ తగిలితే వేల కాకులు చుట్టుముడతాయి! మరి దేశాన్ని శాసించే జనాభా ఉన్న మనము ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉన్నాము! బూర్జువా పెత్తందారి రాజకీయ పార్టీల కొమ్ము కాస్తూ వారి జెండాలు మోస్తూ వారికి జై కొడుతూ సంక్షేమ పథకాల పేరుతో వారిని బిక్షం ఎత్తుకుంటున్నాం.కానీ ఆ సంక్షేమ పథకాలకు పెట్టే డబ్బు కూడా మనదని మర్చిపోతున్నాం.మన జాతిలో ఉన్న ఒక్కరు అమ్ముడుపోతే జాతీ మొత్తం అమ్ముడుపోయినట్టు ప్రచారం చేసుకుంటూ వారు రాజకీయ క్రీడ ఆడుతున్నారు.అందుకే బీసీ బహుజనలారా ఏకం కావాలి !పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప !అనే నినాదంతో ముందుకు సాగి చట్టసభల్లో రిజర్వేషన్లు మరియు ఓబిసి కుల జనగణ మరియు జనాభా దామాషా ప్రకారం పదవులు జనాభా శాతం బట్టి రిజర్వేషన్ సాధించుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగి పూలే, అంబేద్కర్, బీపీ మండల్, ఆశయాలను కొనసాగిద్దామని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషుతో పాటు యువజన అధ్యక్షులు దేరంగుల పరమేష్ సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీనాథ్

# ఏగడివేముల బాలాజీ ఐటిఐ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి.. ఏఐఎస్ఎఫ్ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి గడివేముల ఆగస్టు 4:
ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సురేష్..
మాట్లాడుతూ గడివేముల మండలంలోని శ్రీ బాలాజీ ఐటిఐ కళాశాల డబ్బు కొట్టు సర్టిఫికెట్ పట్టు అనే విధంగా వ్యవహరిస్తూ కేవలం ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్లు ఇచ్చే కేంద్రంగా మారిందని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ తెలిపారు.

గడివేముల మండలంలోని ఆ కళాశాలలో సందర్శించి సమావేశం నిర్వహించారు.కళాశాలలో ఎలక్ట్రిషన్ కోర్సు మాత్రమే నడుస్తుందని ఆ కోర్సులో సంవత్సరానికి సంబంధించి 80 మంది విద్యార్థులు ఉంటే ఒక్కరు కూడా కళాశాలకు రాని పరిస్థితి ఉందని కళాశాలకు రాని విద్యార్థులకు ఒక్కొక్కరికి 25వేల రూపాయల ఫీజు కట్టించుకుని వారిని పబ్లిక్ ఎగ్జామ్ కి మాత్రమే హాజరైనట్లు చేసి సర్టిఫికెట్లు ఇస్తున్నారని విద్యార్థులకు ఎలక్ట్రిషన్ కోర్సులు నైపుణ్యతను నేర్పించకుండా ..కేవలం సర్టిఫికెట్ ఇచ్చే పద్ధతిని మార్చుకోవాలన్నారు.

అలాగే ఇలాంటి కళాశాలపై జిల్లా ఐటిఐ కళాశాలలో కన్వీనర్ తక్షణమే చర్యలు తీసుకుని ఈ కళాశాల గుర్తింపు రద్దుచేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి కళాశాల గుర్తింపును రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దినేష్ కుమార్ మండల నాయకులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి

శనివారం 05 08-2023 ఆగస్టు

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రోజులు దగ్గర పడ్డాయి..ఖబడ్దార్..

- తెలుగుదేశం కార్యకర్తలే భయపడరు.

- మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భయపడతారా.

-వైసిపి గూండాలు..రౌడీలు జాగ్రత్త.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రంహానంద రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 4:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనల్లో వచ్చే ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసిపి గూండాలు,రౌడీలు చేసే దాడులకు బయపడమని జాగ్రత్తగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రంహానంద రెడ్డి హెచ్చరించారు.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.ఎన్టీఆర్ కాంప్లెక్స్ లోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టుల స్థితి గతుల భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భారీగా ప్రజలు మద్దతు తెలపడంతో వైసిపి గూండాలు,రౌడీలు ఓర్వలేక దాడులకు తెగ పడటం సిగ్గుచేటన్నారు.పుంగనూరు పర్యటన ను అడ్డుకోవడా నికి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి డైరెక్ట్ గా అడ్డుకోలేక వైసిపి గూండాలు,రౌడీలు తెగబడి రాళ్ళదాడులు చేయడం ఎవరూ బయపడరన్నారు.పెద్ద రెడ్డి రామచంద్రా రెడ్డి కి రోజులు దగ్గర పడ్డాయనీ గుర్తుచేశారు.తెలుగుదేశం కార్యకర్తలే భయపడరు,అలాంటిది మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భయపడరు అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లా పెద్దిరెడ్డి ఫీల్ అవుతున్నారనీ ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి ఇలాకాలో పులివెందుల లో వచ్చిన భారీగా ప్రజలు హాజరై మద్దతు తెలపడం ఓర్చుకోలేక పోతున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి నాయకులు పగటి కలలు కంటున్నారని ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగురవేసి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూస్తారని అన్నారు.వైసిపి నాయకులు,గూండాలు,రౌడీలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్ట్ పై వైసిపి దృష్టిపెట్టక ప్రాజెక్టుల స్థితి గతులను ప్రజలకు వివరిస్తే ఓర్చుకోలేక దాడులకు తెగ పడుతున్నారని,ప్రజలు గమనిస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిచ్చుక నాగార్జున,మహబూబ్ వలి,మాజీ కౌన్సిలర్ కొండా రెడ్డి,తెలుగుదేశం నాయకులు మద్దికెర కైలాస్,ఖలీల్,వినయ్,జయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు విడుదల చెయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:

రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న 57,132, 680 జీవోలను అన్ని జిల్లాలలో అమలు చేయాలని రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు జీవో నెంబర్ .132. ప్రకారం.పిఎఫ్., ఈఎస్ఐ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నా అమలు చేయలేదనీ స్వచ్ఛభారత్ కార్మికులకు కూడా పిఎఫ్, ఈఎఫ్ఐ అమలు చేయాలని జీవో నెం 680 .ప్రకారం ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఏపీ గ్రామ పంచాయితీ స్వచ్ఛ భారత్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి, యేసు రత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. బాల వెంకట్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ కార్మికులకు జీతాలు ఇవ్వని గ్రామ సర్పంచులు, అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.గత 6 నెలల నుంచి 18నెలల వరకు ఉన్న బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని , రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు టెండర్లతో సంబంధం లేకుండా కార్మికులను విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 2015.లో హైకోర్టు తీర్పును అన్ని జిల్లాలలో అమలు చేయాలని ఆదేశాలు ఉన్నా అమలు చేయడం లేదని జిల్లా కలెక్టర్,డిపిఓ స్పందించి వెంటనే గౌరవ హైకోర్టు ఇచ్చిన సర్క్యులర్ అన్ని జిల్లాలలో అమలు చేయాలని టెండర్ పద్ధతి లేకుండా విధుల్లో కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని టెండర్ విధానంరద్దు చేయాలని చేయాలని అన్నారు. కార్మికులందరూ కలిసికట్టుగా పెద్ద ఎత్తున మన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిన ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దించకపోవడం వల్లే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తున్నామని అన్నారు.అనంతరం డిపిఓ మంజుల వాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు పది రోజుల్లో వారి వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిమ్మరాజు స్వచ్ఛభారత్ యూనియన్ జిల్లా నాయకులు సుబ్బరాయుడు, హనుమంతు, త్యాగరాజు, నాగన్న, దేవదాసు, సుభద్రమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వలి తో పాటు జిల్లా వ్యాప్తంగా 29 మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి కామ్రేడ్ షడ్రక్ ,వారి ఆశయాలు సాధిస్తాం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:

నంద్యాల పట్టణంలోని సి.పి.ఎం పార్టీ ఆఫీస్ నందు, కామ్రేడ్ షడ్రక్ గారి మూడవ వర్ధంతి సంతాప సభ జరిగింది ,ఈ యొక్క సంతాప సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించి నడిపించారు, ముందుగా కామ్రేడ్ షడ్రక్ ఫోటోకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ గారు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు గారు పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు గారు, యేసు రత్నం గారు పాల్గొన్నారు, ఈ యొక్క సంతాప సభను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ గారు, పార్టీ సీనియర్ నాయకుడు తోటా మద్దులు గారు మాట్లాడుతూ, ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం పార్టీ ఉద్యమంలో కామ్రేడ్ షడ్రక్ గారి సేవలు పార్టీ అభివృద్ధికి వారు చేసిన కృషి చాలా గొప్పది అని వారు అన్నారు, ప్రజల కోసం ఎటువంటి త్యాగానికైనా త్యాగం చేయడానికి అయినా ముందు ఉండే వ్యక్తి కామ్రేడ్ షడ్రక్ గారు అని వారు అన్నారు ,అదేవిధంగా కామ్రేడ్ షెడ్రక్ గారు కర్నూలు జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు అనేక భూ పోరాటాలలో పాల్గొని ప్రజల కోసం కేసుల సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన వ్యక్తి, అదే విధంగా దళితుల యొక్క సమస్యల పైన కర్నూలు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించి దళితుల యొక్క సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయిన కమ్యూనిస్టు మహానుభావుడు కామ్రేడ్ షడ్రక్ గారు అని అన్నారు, అదేవిధంగా కర్నూల్ పేపర్ మిల్లులో ఉద్యోగం చేసుకుంటూ కార్మికుల యొక్క సమస్యల మీద పోరాటం నిర్వహిస్తుంటే అప్పుడు ఉన్న పేపర్ మిల్లు యజమానులు అతని ఉద్యోగంలో నుంచి తీసివేసిన భయపడకుండా వాళ్లతో లాలూచీ లేకుండా కార్మికుల యొక్క సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ షడ్రక్ ,అటువంటి వ్యక్తి 2020 కరోనాతో జయించలేక మరణం పొందారు అటువంటి డేరింగ్ డాషింగ్ డైనమిక్ హీరో మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీ పోరాటాలు నిర్వహించడంలో గాని పార్టీని ప్రజల్లోకి తీసుకొని పోవడంలో గాని ఎటువంటి రాజీ పడకుండా దళితుల సమస్యల మీద, కార్మికుల సమస్యల మీద, మైనార్టీల సమస్యల మీద పోరాటం చేసిన మహానుభావుడు అని వారు అన్నారు ,అదేవిధంగా నంద్యాల పార్టీ అభివృద్ధి కావడానికి ఆయన పార్టీ జిల్లా కార్యదర్శి ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధి కోసం అనేక సలహాలు సూచనలు ఇచ్చి ముందుకు నడిపించిన వ్యక్తి కామ్రేడ్స్ సెద్రక్, కాబట్టి వారి ఆశయాలు ముందుకు పోవాలంటే ప్రధానంగా యువకులు పార్టీలోకి రావాలని వారు కోరారు, ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కేఎండి గౌస్, డి లక్ష్మణ్ పార్టీ నాయకులు రామరాజు ,బాల వెంకట్, చైన్ సింగ్ ,హరి, కృష్ణ ,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# అత్యవసర చికిత్సలో సత్వర చర్యలపై శిక్షణా శిబిరం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో మహిళా వైద్యులకు, ఆసుపత్రుల సిబ్బందికి , వివిధ సందర్భాలలో అత్యవసర చికిత్సలో భాగంగా సత్వరం చేపట్టవలసిన చర్యలపై కార్యశాల నిర్వహించారు.

నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం మరియు మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నర్మదా, డాక్టర్ నాగమణి ,డాక్టర్ మాధవి ,డాక్టర్ అరుణకుమారిల నిర్వహణలో జరిగిన ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులకు,ఆసుపత్రి సిబ్బందికి అంతేకాకుండా సాధారణ పౌరులకు కూడా అత్యవసర సమయాలలో సత్వరం చేపట్టవలసిన చర్యలు, గుండె ఆగినప్పుడు, ఊపిరి ఆగినప్పుడు చేయవలసిన విధానాలపై శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరమని తద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడి వెంటనే ఆసుపత్రికి తరలించడానికి అవకాశం ఏర్పడుతుందని,ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నంద్యాల మహిళా విభాగం వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనస్తీషియా వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ నాగరాజా రెడ్డి, ప్రముఖ అనస్తీషియా మహిళ వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కవిత ఇతర మహిళా వైద్యులకు వివిధ ఆస్పత్రుల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నర్మదా, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఈ బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో సాధారణ పౌరులకు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి, రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మి సౌజన్య, నంద్యాల మహిళా వైద్యులు డాక్టర్ కల్పన, డాక్టర్ సాయి వాణి ,డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ సుసుమా లతో పాటు అధిక సంఖ్యలో ఇతర మహిళా వైద్యులు, వివిధ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో విస్తరిస్తున్న రోటరీ క్లబ్ సేవలు.

..డిస్ట్రిక్ట్ ట్రైనర్ శ్రీ రామమూర్తి




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 4:

ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో 2023-24 సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ శతాబ్ది ఉత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. రోటరీ సంస్కృతి ప్రకారం ప్రతి ఏటా జూలై నెలలో నూతన కార్యవర్గాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డలో చేపట్టిన ప్రోగ్రాంలో నూతనంగాఎన్ను కున్న ప్రెసిడెంట్ సెక్రెటరీ లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షునిగా పేరూరు విజయకుమార్, సెక్రటరీగా రామకృష్ణారెడ్డి మహిళా ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ గా శ్రీలక్ష్మి కార్యదర్శిగా ఉమాదేవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా జిల్లా ట్రైనర్ శ్రీరామమూర్తి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతనంగా ఎన్నికైన రోటరీ సభ్యులతో ప్రమాణ స్వీకారం ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ట్రైనర్ శ్రీరామ్ మూర్తి మీడియాతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కూడా ఈరోజు రోటరీ సేవలు ఎన్నో దేశాలలో విస్తరించి ఉన్నాయని అన్నారు.రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ వ్యాప్తంగా ప్రతి క్లబ్ లో నిత్యం ఏదో ఒక విధమైన సేవలను ప్రజలకు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను కూడా ఆయన కొనియాడారు. నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన పేరు విజయకుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా తనను ఎన్నుకున్న రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సెక్రటరీ రామకృష్ణారెడ్డి తో కలిసి తాను ఒక ఏడాది పాటు పనిచేసి క్లబ్ కు మరింత పేరు తీసుకుని వస్తానని విజయ్ కుమార్ తెలిపారు. ఆనంతరం తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే ఇద్దరికీ రోటరీ క్లబ్ ఆర్థిక సహకారంతో తోపుడు బండ్లను ఉచితంగా అందజేశారు.

నూతన సభ్యులకు స్వాగతం..

ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ లో నూతన సభ్యులుగా జాయిన్ అయిన సీనియర్ జర్నలిస్టు ఓబులం జయ ప్రసాద్, న్యాయవాది గాధం శెట్టి గణేష్ లకు పిన్ ప్రధానం చేసి స్వాగతం పలికారు. నూతన సభ్యుడు జయప్రసాద్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అభివృద్ధికి తమ వంతు సేవలు అందించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గతంలో పనిచేసిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు ఇన్నర్ వీల్ సభ్యులను కూడా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ దేవిసెట్టీ హరీష్ బాబు,%వీజ% వేణుగోపాల్ డా. రామసుబ్రమణ్యం, శబరీష్ సత్యం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి విశ్రాంత ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి రోటరీ ఆరోగ్య వేదిక వ్యవస్థాపకుడు డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి ఇన్నర్ వీల్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, చార్టెడ్ ప్రెసిడెంట్ గాయత్రీ దేవి, దేవి శెట్టి హరిత, టంగుటూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలబాటపై అంతర్యుద్ధం వైపు అడుగులు!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 4:
మణిపూర్ మారణకాండ ప్రారంభమై మూడునెలలు కావస్తున్నది. సామాజిక మాధ్యమాల మీద రెండున్నర నెలల నిషేధం వల్ల జరుగుతున్నది బైటికి తెలిసే అవకాశమే లేకుండా పోయింది. ఇంటర్నెట్ మీద ఆంక్షల సడలింపు మొదలయ్యాక, బాధితులు బైటికి రావడానికీ, జాతీయ పత్రికల విలేఖరులు కొండ ప్రాంతాలకూ వెళ్లడానికీ వీలుదొరికాక క్రమక్రమంగా వెలికివస్తున్న సమాచారం భయం గొలుపుతున్నది.

మెయితీలు చేసిన మూకదాడులలో దాదాపు రెండు వందల మంది హత్యకు గురయ్యారనీ, వేలాది మంది గాయపడ్డారనీ, నిరాశ్రయులయ్యారనీ, వందలాది గ్రామాలు, క్రైస్తవ చర్చిలు తగులపెట్టబడ్డాయనీ, అనేకమంది ఆదివాసీ స్త్రీలు అత్యాచారాలకు గురయ్యారనీ, కుకీలు చేసిన ప్రతిదాడులలో కూడా మెయితీలకు ప్రాణనష్టం జరిగిందనీ మెల్లమెల్లగా వార్తలు వస్తున్నాయి. ఈ మారణకాండను అరికట్టవలసిన, అరికట్టగలిగిన ప్రభుత్వ బలగాలు మౌనంగా ఉండడమో, దౌర్జన్యకారులకు సహకరించడమో చేశాయి. నేరస్తుల మీద విచారణలు, శిక్షల ప్రక్రియను ప్రారంభించి, ప్రజల మధ్య సామరస్యం కుదిర్చి, శాంతి భద్రతలను పునరుద్ధరించి, చట్టబద్ధ, నాగరిక పాలన సాగించవలసిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ విధి నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యాయి. ఘర్షణను ఎగసన దోశాయి, ఒక తెగ మీద మరొక తెగ, ఒక మతస్తుల మీద మరొక మతస్తుల దాడులను ప్రోత్సహించాయి. ఇది ఒక రకంగా అంతర్యుద్ధంతో సమానమైన దారుణ మారణకాండ.

ఈ ఘోరాలన్నిటినీ మించినది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, అక్కడ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ మాతృ సంస్థ, దాని పరివారంలోని ఇతర సభ్యులు సాగిస్తున్న భారీ అబద్ధ ప్రచారం. సంఘ్ పరివార్ వాట్సప్ ఫాక్టరీలు, ట్రోల్ సైన్యాలు ప్రచారంలోకి తెస్తున్న ఈ అబద్ధాల లక్ష్యం అసలు వాస్తవాల నుంచి ప్రజల దృష్టిని పక్కకు మళ్లించడమే. మణిపూర్‌లో సాగిన హింస మీద, ఆ హింసకు మూలకారణాల మీద, సంఘ్ పరివార్ జరపదలచిన, ప్రయోగాలు సాగిస్తున్న అంతర్యుద్ధం మీద చర్చ జరగకుండా, దృష్టి ఈ అబద్ధాల మీదికి పోయేలా చేయాలనేదే వారి కోరిక. ఈశాన్య భారత సంక్లిష్ట, సంక్షుభిత వర్తమాన చిత్రంలో ఏ వాస్తవానికైనా అనేక కోణాలున్నాయి గనుక ఎంపిక చేసిన ఒకానొక కోణపు వాస్తవాన్ని పూర్తిగానో, సగమో ఉటంకించి, ఆ చిటికెడు నిజంతో తమ కుండెడు విషానికి విశ్వసనీయత తెచ్చుకోవడం వారి ప్రయత్నం.

ఈ సందర్భంలో మణిపూర్ మారణకాండ అసలు విషయాలు బైటపడకుండా ఉండడానికి అల్లుతున్న వాట్సప్ అబద్ధాల ఫాక్టరీ ఉత్పత్తులను, సామాజిక మాధ్యమాలలో చెలరేగుతున్న అబద్ధాలను నిశితంగా పరిశీలించవలసి ఉంది. మే మొదటివారం నుంచే ఈ అబద్ధాల, ఆరోపణల ప్రచారం ప్రారంభమయింది. కుకీ స్త్రీలను వివస్త్రలను చేసి ఊరేగించిన దురంతపు వీడియో జూలై మూడో వారంలో బైటపడి, దాన్ని ఖండించేవారు పెరగడంతో ఇప్పుడు ఈ అబద్ధాల ఫాక్టరీ ఓవర్ టైమ్ పని చేస్తున్నది. మొత్తంగా గత పది, పదకొండు వారాల అబద్ధాల ఫాక్టరీ ఉత్పత్తులు డజన్ల కొద్దీ ఉన్నాయి గాని ప్రధానమైనవి పది.

అవి%--% 1) అది దశాబ్దాలుగా సాగుతున్న తెగల మధ్య ఘర్షణ. ఒక తెగను షెడ్యూల్డ్ తెగగా గుర్తించి, మరొక దాన్ని



గుర్తించనందువల్ల జరుగుతున్న ఘర్షణ.

2) క్రైస్తవులైన కుకీలు, హిందువులైన మెయితీల కన్న ఎక్కువ అధికారాలు అనుభవిస్తూ, మెయితీల మీద చేసిన దౌర్జన్యాలకు ప్రతీకార దాడులు.

3) అసలు కుకీల మీద జరిగిన దాడులుగా చెపుతున్నవి, వాస్తవంగా మెయితీల మీద జరిగినవే.

4) కుకీ వంటి తెగలు కొండ ప్రాంతాలలో గంజాయి సాగు చేస్తూ, అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యాపార ముఠాలతో కలిసి తమ వ్యాపారానికి అడ్డుకట్ట తగలగూడదని చేస్తున్న దుష్ప్రచారం ఇది.

5) కుకీ, నాగా తీవ్రవాదులు, సీమాంతర ఉగ్రవాదులతో, రోహింగ్యాలతో చేతులు కలిపి, చొరబాటుదారులకు మార్గం సుగమం చేయడానికి చేస్తున్న ఆరోపణలివి.

6) ఈ ఘర్షణల వెనుక, ఆరోపణల వెనుక చైనా హస్తం ఉంది.

7) కుకీ ఆదివాసులు చైనా నుంచీ, మయన్మార్ నుంచీ అందిన అత్యాధునిక మారణాయుధాలు వాడుతున్నారు.

8) ఉమ్మడి పౌర స్మృతి మీద చర్చ జరగకుండా చేయడానికి జరిగిన రాజకీయ కుట్రలో భాగంగా సరిగ్గా పార్లమెంటు సమావేశాల ముందు వీడియో విడుదల జరిగింది.

9) మెయితీ స్త్రీల మీద కూడా ఇటువంటి అత్యాచారాలెన్నో జరిగాయి గాని, వారు తమ స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడతారు గనుక వాటిని బైటపెట్టడం లేదు. కుకీలు మాత్రం తమ స్త్రీల శరీరాలనే ఆయుధాలుగా వాడుతున్నారు.

10) మొత్తంగా భారతీయ జనతా పార్టీ పాలనను అప్రతిష్ఠపాలు చేయడానికి జరుగుతున్న ప్రయత్నమిది.

ఎక్కడో ఒక చిటికెడు నిజం కలిపిన ఈ కుండల కొద్దీ అబద్ధాలకు ఒక్కొక్కదానికీ వివరమైన జవాబులు, సాక్ష్యాధారాలతో ఖండనలు రాయవచ్చు. అది ఒక గ్రంథమే అవుతుంది. వీటిలో విదేశీ హస్తం, రాజకీయ హస్తం, ఆయుధాల వాడకం, దాడికి గురైన వాళ్లే దాడి చేశారనడం, స్త్రీల శరీరాలను ఆయుధాలుగా వాడుకుంటున్నారనడం, రాజకీయ ప్రయోజనాల సందర్భం వంటి అబద్ధాలు, ఆరోపణలు హాస్యాస్పదమైనవి. కొండ ప్రాంతాల్లో ఇప్పటికీ సాక్ష్యాలు మిగిలిన విధ్వంసం, హత్యకు గురైన కుకీల సంఖ్య, నిరాశ్రయులైన కుకీల సంఖ్య, కుకీ స్త్రీల మీద అత్యాచారాలు, తగులబడి, ధ్వంసమైపోయిన చర్చిలు వంటి కఠోరమైన సాక్ష్యాధారాలే ఈ అబద్ధాలకు జవాబు చెపుతాయి. చొరబాటుదార్లు, గంజాయి వ్యాపారం, విదేశీ ఆయుధాలు వంటి వాటి మీద ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోలేదని, కనీసం కేసులు కూడా పెట్టలేదని చూస్తేనే అవి అబద్ధాలని తేలిపోతుంది.

మణిపూర్‌లో భిన్నమైన తెగలున్నాయనేదీ, వాటి మధ్య చాలా కాలంగానే ఘర్షణలున్నాయనేదీ నిజమే గాని, అవి ఇప్పుడే ఇంత హింసాత్మకం కావడానికి కారణం తెగల ఘర్షణ మాత్రమే కాదు. తెగల మధ్య ఐక్యత, సామరస్యం చరిత్ర కూడా ఎక్కువగానే ఉంది. వలస కాలంలోనూ, 1947 తర్వాత కూడా అన్ని తెగల యువకులూ ఉమ్మడిగానో విడివిడిగానో సాయుధ పోరాటాలు నడిపిన చరిత్ర కూడా ఉంది. ఆయా తెగల ప్రత్యేక చరిత్ర వల్లనే వాటిలో కొండ ప్రాంతాలలో ఉండే కుకీ, నాగా, జో, చిన్ వంటి దాదాపు 30 తెగలకు షెడ్యూల్డ్ తెగలుగా గుర్తింపు వచ్చింది. మైదాన ప్రాంతాలలో, లోయలో ఉండి, రాజవంశంగా కూడా ఎదిగిన మెయితీలకు ఆ గుర్తింపు లేకుండా పోయింది.

ఇప్పుడు కూడా మెయితీలు ఆ గుర్తింపు కావాలని కోరుకుంటున్నది కొండ ప్రాంతాల భూములు కొనే అవకాశం కోసం మాత్రమే. ది మణిపూర్ లాండ్ రెవెన్యూ అండ్ లాండ్ రిఫార్మ్స్ ఆక్ట్, 1960, సెక్షన్ 158 ప్రకారం కొండ ప్రాంతాలలోని భూమి షెడ్యూల్డ్ తెగకు చెందనివారు కొనుక్కోవడానికి వీలులేదు. ఇది దేశవ్యాప్తంగా ఆదివాసులను రక్షించే, భూమి మీద, అడవి మీద ఆదివాసుల హక్కును పరిరక్షించే నిబంధన. ఇప్పుడు షెడ్యూల్డ్ తెగ గుర్తింపు వల్ల సాధారణ మెయితీలకు ప్రభుత్వోద్యోగాల, విద్యావకాశాల రిజర్వేషన్ ఫలాలు ఏ కొద్దిగానైనా దక్కుతాయేమో గాని అంతకన్న ఎక్కువగా మణిపూర్ కొండ ప్రాంతాల భూమిని మెయితీ నాయకులుగా చెప్పుకుంటున్న దళారీలు బినామీలుగా దేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించే అవకాశం దొరుకుతుంది. కనుక ఇది తెగల మధ్య ఘర్షణగా కనబడుతున్నది గాని వాస్తవంగా భిన్నమైనది.

కొండ ప్రాంతాల ఆదివాసుల్లో ఎక్కువ మంది క్రైస్తవులు కావడం, మైదాన, లోయ ప్రాంతపు మెయితీల్లో ఎక్కువమంది హిందువులు కావడం వల్ల దీనిలో క్రైస్తవ వ్యతిరేక, హిందూ మతోన్మాద దాడి అంశం ఉంది గాని, అంతకు మించిన రాజకీయార్థిక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2021 ఆగస్ట్‌లో రూ.11,040 కోట్లతో ప్రారంభించిన 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %--% ఆయిల్ పామ్' అనే ప్రాజెక్టు ఈశాన్య రాష్ట్రాల మీద కేంద్రీకరించింది. ఈ పామ్ ఆయిల్ ఉత్పత్తి, శుద్ధీకరణ, టోకు, చిల్లర అమ్మకాలలో ఉన్న ప్రధానమైన కంపెనీలు అదానీ విల్మార్, అంబానీ రిలయన్స్, రాందేవ్ బాబా పతంజలి, గోద్రెజ్ అగ్రోవెట్. ఇప్పుడు మణిపూర్ కొండప్రాంతాల భూముల క్రయవిక్రయాల ఆంక్షలు తొలగిపోతే ఈ నాలుగు కార్పొరేట్ రాబందులు అక్కడ వాలతాయి. దీనితోపాటు ఆ మణిపూర్ కొండల్లో ఉన్న విలువైన ఖనిజ నిలువల కోసం ఈ రాబందులూ, మరిన్ని రాబందులూ వాలతాయి.

ఈ కారణాలతో పాటు ముఖ్యమైన రాజకీయ కారణం మరొకటుంది. ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు ముగ్గురూ తమ హిందూ రాష్ట్రానికి ప్రధాన శత్రువులని సంఘ్ పరివార్ సిద్ధాంతకర్త ఎం.ఎస్. గోల్వాల్కర్ ఉపదేశించాడు. కొత్తతరం సంఘ్ పరివార్ నాయకులు ఆ మాటనే 3ఎమ్ (ముల్లా, మిషనరీ, మార్క్సిస్ట్) అంటున్నారు. ముస్లింల మీద మారణకాండకు గుజరాత్‌ను ప్రయోగశాలగా వాడుకున్నారు. క్రైస్తవుల మీద మారణకాండకు ప్రయోగశాలగా మణిపూర్‌ను వాడుకుంటున్నారు. ఇప్పుడు మణిపూర్ మారణకాండకు ప్రధాన బాధ్యులలో ఒకరైన మెయితీ లీపున్ అనే సంఘ్ పరివార్ సంస్థ నాయకుడు ప్రమోత్ సింగ్ గుజరాత్‌లో చదువుకుని వచ్చాడనీ, మణిపూర్‌లో మాత్రమే 'పరిశుద్ధ హిందుత్వ ఉంద'ని అంటాడనీ, అక్కడ ఆరెస్సెస్ శాఖల తరహా శిక్షణ ఇస్తున్నాడనీ గమనిస్తే, సంఘ్ పరివార్ అంతర్యుద్ధానికి మణిపూర్ తాజా ప్రయోగశాల అన్న విషయం తేటతెల్లమవుతుంది.



## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ పై

# అవగాహన ర్యాలీ.

### -ఎంపీడీవో శివ నాగజ్యోతి

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 04:
మహానంది మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీని ఎంపీడీవో శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచితే అంటు వ్యాధులు ప్రబలే దానికి ఆస్కారం ఉండదని, ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్డిని ఉపయోగించాలని, గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి కుటుంబం మీ మరుగుదొడ్డిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి వద్ద మరుగుదొడ్డి సదుపాయం లేని వారు గ్రామంలో సామాజిక సామూహిక మరుగుదొడ్డిని వాడుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు మరియు మలమూత్ర విసర్జన తరువాత మీ చేతులను తప్పనిసరిగా సబ్బుతో శుభ్రపరుచుకోవాలని, అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాకాలం వర్షాకాలం కావున ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వర్షపునీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులే ప్రబల అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వ్యర్థాలను పంచాయతీ వారు కేటాయించిన చెత్త వాహనాలలోనే వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపిటిసి స్వరూప, పంచాయితీ కార్యదర్శి నాగ సంజీవరావు, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, ఏపీవో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 4:
నంద్యాల మండలము లోని భీమవరం గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీ ఇ.ప్రసాద రావు గారు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశముకు హాజరై రైతులకు అన్ని పంటల గురించి మరియు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని గ్రామ వ్యవసాయ సహాయకురాలు కావ్య కి ఆదేశించారు. తరువాత గ్రామములోని మొక్క జొన్న, సోయాబీన్, మినుము మరియు వరి నారు మడులను పరిశీలించారు. ప్రస్తుతం మొక్కజొన్న 40-45 రోజుల పంట గా ఉంది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉదృతి గమనించడం జరిగినది. దీని నివారణకు ఇమమెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అలాగే మినుము మరియు సోయా బీన్ లలో పచ్చ పురుగు మరియు లద్దే పురుగులు గమనించి నివారణకు అసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు. వరి నారుమడులలో కాండము తొలుచు పురుగు మరియు ఉల్లికోడు పురుగు ల ఉదృతి పెరగకుండా వుండటానికి రైతులు ఒక సెంటు నారుమడి కి 150 గ్రాములు కర్బోఫ్యూరాన్ 3%+% గుళికలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనోహర్ రెడ్డి, వి ఏ ఏ కావ్య, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.